

Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ | కామారెడ్డి

మంగళవారం, 20 ఆగష్టు 2024

పేజీలు: 05




# మాయమైపోతున్న వందేళ్ల నాటి మహా వృక్షాలు.

- జాతీయ రహదారి విస్తరణ పనులతో నేలకొరుగుతున్న వందేళ్ల నాటి చెట్లు.
- పచ్చదనం పై తప్పని గొడ్డలి వేటు.
- నాగిరెడ్డిపేట మండలంలో చెట్ల తొలగింపు పనులు ముమ్మరం.

నాగిరెడ్డిపేట్, అగస్టు 18, సూర్య మేజర్ న్యూస్

మెదక్- రుద్రూర్ 765 (డీ) జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా రోడ్డు కిరువైపులా ఉన్న చెట్లను నరికేస్తుండడంతో మహా వృక్షాలన్ని నేల కొరుగుతున్నాయి. సుమారు గత వందేళ్ల క్రితం రోడ్డు నిర్మాణ సమయంలో గతంలో రోడ్డుకు ఇరువైపులా నాటిన చెట్లు పెరిగి మహావృక్షాలైయ్యాయి. సంవత్సరాల తరబడి రహదారి వెంట వెళ్లే ప్రజలకు, వాహనదారులకు నీడను ఇస్తూ ఎంతో అహ్లాదాన్ని పంచిపెట్టాయి. అలాంటి మహా వృక్షాలు ప్రస్తుతం జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా వేలాది చెట్లు నేల కొరుగుతూ కనుమరుగవుతున్నాయి. జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా పచ్చదనం పైన గొడ్డలి వేటు తప్పడం లేదు.

## రూ " 899 కోట్లతో మెదక్ - రుద్రూర్ 765 (డీ) జాతీయ రహదారి విస్తరణ పనులు...

మెదక్ నుంచి రుద్రూర్ వరకు 765 డీ జాతీయ రహదారి నిర్మాణం పనుల కోసం 2022లో కేంద్ర ప్రభుత్వం 899 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. 2024 మార్చి 5 న పటన్ చెరులో జరిగిన విజయ సంకల్ప సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొని ,ఈ జాతీయ రోడ్డు నిర్మాణం పనులకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఈ జాతీయ రోడ్డు నిర్మాణం పనులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేయడంతో జాతీయ రోడ్డు విస్తరణ ప నులు వెంటనే ప్రారంభమయ్యాయి. మెదక్ జిల్లాలోని హవేళి ఘన్ పూర్ మండలంలో, నాగిరెడ్డిపేట మండలంలో ఈ జాతీయ రహదారి విస్తరణ పనులు అత్యంత వేగవంతంగా జరుగుతున్నయి. మెదక్ నుంచి ఎల్లారెడ్డి వరకు ఒక ప్యాకేజీ ద్వారా, ఎల్లారెడ్డి నుంచి రుద్రూర్ వరకు మరో ప్యాకేజీ ద్వారా జాతీయ రోడ్డు విస్తరణ పనులు జరగనున్నాయి. ప్రస్తుతం మెదక్ - ఎల్లారెడ్డి ప్యాకేజీ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. దీంతో ప్రస్తుతం రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను నరికేస్తున్నారు. రోడ్డుకు ఇరుప్రక్కల మామిడి చెట్లు, మర్రి చెట్లు, వేప చెట్లు అత్యధికంగా ఉన్నాయి. సుమారు వందేళ్ల క్రితం అప్పట్లో రోడ్డు నిర్మాణం సమయంలో నాటిన ఈ చెట్లు ప్రస్తుతం మహావృక్షాలుగా మారి ప్రజలకు, బాటసారులకు ఎంతో ఉపయోగపడ్డాయి. మామిడి కాత సమయంలో ఈ మామిడి చెట్లన్ని కాత కాయడంతో, ఈ మామిడి చెట్ల కాయలు, మామిడి పండ్లు ఆయా గ్రామాల ప్రజలకు, బాటసారులకు, వాహనదారులకు ఎంతో ఉపయోగపడేవి.అలాంటి మహావృక్షాలు

2

## రాఖీ పౌర్ణమి సందర్భంగా కిటకిటలాడిన బస్టాండ్..

ఆర్మూర్ ప్రతినిధి, ఆగస్టు 19 సూర్య మేజర్ న్యూస్.

రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం ఆర్మూర్ ఆర్టీసీ బస్టాండ్ మహిళలతో కిటకిటలాడింది. అన్న చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచిన రాఖీ పౌర్ణమి పండగ సందర్భంగా పలువురు మహిళలు రాఖీలు కట్టడానికి బస్టాండ్ కు తరలివచ్చారు. దీంతో ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు సౌకర్యాలను డిపో మేనేజర్ రవికుమార్ కల్పించారు. ఆయన వెంట ట్రాఫిక్ సూపర్వైజర్, మెకానికల్ ఫోర్ మెన్, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## రోడ్డు మధ్యలో గుంత... వాహనదారులకు చింత.....

మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 19

ప్రమాదాలు జరిగితే హడావుడిగా స్పందిస్తూ, నిబంధన గుర్తు చేసుకునే అధికారులు వాటి నివారణకు ముందు మాత్రం పట్టనట్టుగా వ్యవహరిస్తారు. ప్రమాదం అని అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోకుండా తమ బాధ్యతలను విస్మరిస్తారు. మండలంలోని బొంకన్పల్లి, గొట్టుముక్కల మధ్య రోడ్డుపై గుంత ఏర్పడి ప్రమదకరంగ మారింది. అధికారులు వెంటనే స్పందించి రోడ్డుపై గుంతను పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.



- ఘనంగా రక్షాబంధన్ వేడుకలు.
- కలకత్తా డాక్టర్ వైద్య విద్యార్థిని అత్యాచార ఘటనలో నిందితులను ఉరితీయాలి

(వివరాలు లోపలి పేజీలో....)

- భవన నిర్మాణ కార్మికులకు రక్త పరీక్షల నిర్వహణ

# మాయమైపోతున్న వందేళ్ల నాటి మహా వృక్షాలు.

( మొదటి పేజీ తరువాయి )



జాతీయ రహదారి విస్తరణ పనుల ఫలితంగా గొడ్డలి వేటుకు బలవుతూ నేలకొరుగుతూ కనుమరుగవుతున్నాయి.

## 10 వేల వరకు చెట్లు తొలగింపు....

ఈ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ మూడు జిల్లాల పరిధిలోని ప్రస్తుతం రోడ్డుకు ఇరువైపుల ఉన్న సుమారు 10 వేల చెట్లను తొలగించనున్నట్లు తెలుస్తోంది. మూడు జిల్లాల పరిధిలోని మెదక్, నాగిరెడ్డి పేట, ఎల్లారెడ్డి, బాన్సువాడ, వర్ని అటవీ శాఖ రేంజ్ అధికారులు చెట్లను సర్వే నిర్వహించి తొలగించాల్సిన చెట్లను గుర్తించారు. కామారెడ్డి జిల్లా పరిధిలో నాగిరెడ్డి పేట మండలం పోచారం గ్రామం నుంచి నస్రుల్లాబాద్ మండలం వరకు సుమారు 7, 800 చెట్లు తొలగించెందుకు అటవీ శాఖ అధికారులు సర్వే జరిపి గుర్తించినట్లు తెలుస్తోంది. నాగిరెడ్డిపేట అటవీ శాఖ రేంజ్ పరిధిలోని పోచారం గ్రామం నుంచి మాచాపూర్ వరకు చెట్లను సర్వే నిర్వహించి నట్లు నాగిరెడ్డి పేట్ రేంజ్ పరిధిలో 1100 చెట్లు తొలగించెందుకు గుర్తించినట్లు మండల ఎఫ్ ఆర్ వో వాసుదేవ్ తెలిపారు. నాగిరెడ్డి పేట మండలంలో చెట్ల తొలగింపు కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. రహదారి ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి వాహనాల ద్వారా కలపను సంబంధిత కంట్రాక్టర్ హైదరాబాద్ కు తరలిస్తున్నారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చెట్లను తొలగిస్తున్నందున, తొలగిస్తున్న చెట్లకు బదులుగా రెట్టింపు కొత్త మొక్కలు నాటేందుకు అటవీశాఖ అధికారులు అన్ని చర్యలు చేపడుతున్నారు. ఆయా రేంజ్ పరిధిలో తొలగిస్తున్న చెట్ల సంఖ్యను బట్టి అటవీ శాఖకు కేటాయించిన స్థలంలో ప్రస్తుతం తొలగించిన చెట్లకు బదులుగా రెట్టింపు మొక్కలను నాటుతామని అటవీ శాఖ అధికారులంటున్నారు.

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకమే రక్షాబంధన్

## ఆడపడుచులు రాకతో కళకళలాడిన తల్లిగారిల్లు





**ఎల్లారెడ్డి, ఆగస్ట్ 19, సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి మండలంతో పాటు ఆయా గ్రామ గ్రామాన రక్షబంధన్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో రక్ష బంధన్‌ను రాఖీ పౌర్ణమి గా పిలవబడుకునే పండుగ రోజు అన్నదమ్ముల చేతికి అక్క, చెల్లెలు రాఖీ కట్టి తమ ప్రేమ ఆప్యాయతను తెలియచేస్తారు. రక రకాలైన రాఖీ లు, దూది పోగుతో, ముడిపడిన దారం తో ప్రస్తుతం రక్షాబంధనంగా నిలుస్తున్నాయి. పండుగలకు ప్రత్యేక శ్రావణమాసం ఈ మాసంలో కురిసే చిరుజల్లులకు పచ్చని పంట పొలాలతో పకృతి కలకలలాడుతూ ఉంటుంది. దీనికి తోడు శ్రావణమాసం విశిష్టమైన మాసం కావడంతో ఈ మాసంలో వచ్చిన పండుగలతో ప్రతి పండుగ సంబరాలు ఘనంగా వుంటాయి. శ్రావణమాసంలో వచ్చే రాఖీ పౌర్ణమి కి అక్కచెల్లెళ్లు అన్నదమ్ములకు సాంప్రదాయ బద్దంగా రాఖీలను కట్టి స్వీట్స్ తినిపించడం సోదరులు కానుకలు ఇవ్వడం అనేది ఆనాటి నుండి వస్తున్న ఆచారం సంప్రదాయం పద్ధతులను అనుసరించాలని రాఖీ కట్టి అనంతరం సోదరీమణులు సోదరులకు తిలకం దిద్ది మంగళహారతి ఇస్తారు. అనంతరం సోదరులు కట్నాన్ని సమర్పిస్తారు. రాఖీలను కడుతున్న సమయంలో నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనిద్దరం కలిసి దేశానికి రక్ష అని అంటారు. ఒకరికొకరు రాఖీలు కడతారు. ఏది ఏమైనాప్పటికి రాఖీ పండగ బంధాలను పది కాలాలపాటు పదిలంగా ఉండేందుకు ఈ రక్షాబంధనం తోడ్పాటు అందిస్తుందని చెప్తారు. హిందువులకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన రోజుగా భావిస్తారు.

# తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్

## జిల్లా ఉపాధ్యక్షులుగా దొడ్లే కృష్ణారావు



**సదాశివనగర్, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ నూతన కార్య వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా నర్సింలు (ప్రజా జ్యోతి), ఉపాధ్యక్షులుగా దొడ్లే కృష్ణారావు (సూర్య) లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముఖ్య అతిథిలుగా రాష్ట్ర అధ్యక్షుడు లాండె భాస్కర్ రావు, ప్రధాన కార్యదర్శి ఇందూరి సిద్దాగౌడ్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ., జర్నలిస్టుల హక్కులకు ప్రభుత్వం పెద్దపీట వేయాలని అన్నారు. జర్నలిస్టుల పై పెరుగుతున్న ఒత్తిడిల అధిగమించేందుకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అన్ని విధాలుగా సహకరిస్తుందని ప్రతి ఒక్క జర్నలిస్ట్ కు ప్రాధాన్యత కల్పించే విధంగా సహాయ సహకారాలు అందించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిండికేట్ బ్యాంక్ ముందు రైతుల నిరసన.

**ఎడపల్లి, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్**



ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీలో భాగంగా మూడవసారి కూడా లిస్టులో పేరు లేకపోవడం పట్ల సిండికేట్ బ్యాంక్ ముందు రైతులు సోమవారం నిరసన నిర్వహించారు.ఎడపల్లి మండలము మంగళ్ పాడ్ గ్రామానికి చెందిన సుమారు 70 మంది రైతులు తమకు మూడోసారి కూడా లిస్టులో పేరు రాకపోవడం పట్ల రుణమాఫీ విషయంలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ సిండికేట్ బ్యాంకు ఎదుట నిరసన తెలుపుతూ ఆందోళన బాట పట్టారు. విషయం తెలుసుకున్న ఏవో సిద్ది రామేశ్వర్,ఎస్సై వంశీకృష్ణారెడ్డి ఘటన స్థలానికి చేరుకొని రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ., మూడోసారి కూడా లిస్టులో పేరు రాకపోవడం ఏంటని ప్రతిసారి డాటా నాట్ ఫౌండ్ అని చూపిస్తుందని తెలిపారు. సిండికేట్ బ్యాంక్ వెళ్లి అధికారులు అడగగా రుణమాఫీ పైసలు జమకాలేదని వ్యవసాయ అధికారులు దగ్గర అడగాలని సూచించారు. మీరు వారి వద్ద రైతు రుణమాఫీల పట్ల అడగాలని వారిలో చెప్పడం సమంజసం కాదని ఎద్దేవ చేశారు. గ్రామంలో సుమా 154 మంది రైతులకు రుణమాఫీ ఇప్పటివరకు కాలేదని, సిండికేట్ బ్యాంక్ మేనేజర్ మాత్రం 67 మందికి మాత్రమే కాలేదు అంటున్నాడు అని పరిస్థితి ఏం అర్థం కాక తీవ్ర నిరాశకు లోనవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు అధైర్య పడకుండా కొన్ని రోజులు ఆగాల్సిందిగా రైతులకు ఏవో సిద్ధిరామేశ్వర్ విజ్ఞప్తి చేశారు.

# వికలాంగుల నిధుల్ని పెంచాలని డిమాండ్

## జిల్లా అధ్యక్షులు ఏశాల గంగాధర్

**బోధన్, ఆగస్ట్ 19, సూర్య మేజర్ న్యూస్**

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బోధన్ మండలం మందర్న గ్రామంలో సమావేశం నిర్వహించడం జరిగింది. మైత్రి లక్ష్మణ్ అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు ఏ శాల గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు గైని రాములు మాట్లాడుతూ., కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో వికలాంగులకు సంబంధించి నిధుల్ని పెంచకుండా పెన్షన్ ని పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేస్తున్నాయి. ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం కేంద్ర ప్రభుత్వం నెలకు 3000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం నెలకు 6000 రూపాయలు పెన్షన్ వెంటనే అమలు చేయాలని వికలాంగులు డిమాండ్ చేయడం జరిగింది. వికలాంగులకు ఇల్లు కట్టుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలి ప్రతి వికలాంగుడికి నెలకు 35 కిలోల అంతోదయ కార్డు ద్వారా బియ్యాన్ని పంపిణీ చేయాలి. వికలాంగులందరికీ రైల్ ఫాస్టు ఇవ్వాలి బస్పాసులు ఇవ్వాలి. ఉద్యోగాలలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలి ప్రభుత్వ పథకాలలో ప్రతి వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించాలి పథకాలు తదితర సమస్యలన్నీ పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రామ్ పటేల్, ముంజం సాయిలు, ఎల్లయ్య, సింగాడి లక్ష్మణ్, లక్ష్మి, గంగాధర్, మహేష్ మహేందర్, పోశెట్టి, శంకర్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.



## తమ సమస్యలు పరిష్కరించాలనీ

# నేటి నుండి ఆరోగ్య మిత్ర ల సమ్మె బాట..

ఎల్లారెడ్డి, ఆగస్ట్ 19, సూర్య మేజర్ న్యూస్

ఆరోగ్య మిత్రల సమస్యలు పరిష్కరించాలని గత ఆరు మాసాలుగా ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనరసింహకు వినతిపత్రం ఇచ్చినా స్పందించని నేపథ్యంలో జూబ్లీహిల్స్లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో సమ్మె నోటీసు ఇచ్చామని ఆరోగ్య మిత్ర బృందం నాయకులు సాయి బాబా తెలిపారు. ఈ నెల 20 నుండి ఆరోగ్య మిత్ర బృందం సమ్మె కు వెళ్తున్నామని ఆదివారం **సూర్య మేజర్ న్యూస్** తో తెలిపారు. ఆయన మాట్లాడుతూ., ఈ సమ్మె నోటీసును ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ శ్రీ డిఈఓ. రమేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆపరేషన్ డిపార్ట్మెంట్ శ్రీ రామకృష్ణ కు కార్తిక్ రెడ్డి, జిఎం అకౌంట్ డిపార్ట్మెంట్ కు కూడా ఇచ్చామని, ఈ సందర్భంగా 25 జిల్లాల నుంచి వచ్చిన జిల్లా అధ్యక్ష కార్య దర్శులతో, అధికారులతో చర్చలు జరిగాయి. 14 రోజులు లోపు సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగిందనీ, లేని



పక్షంలో సమ్మె అనివార్యంగా చేయవలసి వస్తుందని అందుకు ప్రభుత్వమే భాధ్యత వహించాలని తెలియచేశారు. ఈ సమ్మె నోటీసు కార్యక్రమానికి అధ్యక్షులు భూపాల్. రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య ఆధ్వర్యంలో వివిధ జిల్లాల ఆరోగ్య మిత్రలు పాల్గొంటారని అన్నారు. సూపరిండెంట్ ప్రాంతీయ ఆసుపత్రి - ఎల్లారెడ్డి ఆరోగ్యశ్రీ సిబ్బంది వేతనాల పెంపు, ఆరోగ్యమిత్ర లకు డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్, క్యాడర్, కల్పించుటకు తెలం గాణ రాష్ట్రంలో ఆరోగ్య హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిం చబడుతున్న ఆరోగ్యశ్రీ పథకము, హెల్త్ ఆయుష్మాన్ భారత్, హెల్త్ స్కీమ్, పదకము, ప్రభుత్వ హాస్పిటల్, ప్రైవేట్ హాస్పిటల్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎండిఏ పి జి డిగ్రీ అర్హతతో, కూడిన దాదాపు 900 మంది సిబ్బంది రాష్ట్ర వ్యాప్తంగా, కేట గిరీలలో జిల్లా మేజర్ టీమ్ లీడర్, ఆఫీస్ అసోసియేట్ ఆరోగ్య మిత్రలుగా 24 గంటలు విధులు నిర్వహిస్తున్నారు. ప్రజలకు ఆరోగ్య సేవలు అత్యంత చేరువ చేస్తూ 2007 నుండి గత 18 సంవత్సరాలుగా విలి పోర్సింగ్ విధానములో పని చేస్తున్నారు. లక్షల మందికి ఆపరేషన్స్ ఈ పథకంలో జరిగా యని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభినందించింది. రాష్ట్రంలో ఇప్పటివరకు ఎన్నో అవార్డులు సాధించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచి దేశవ్యాప్తంగా మంచి పేరు తీసుకురావ డంలో మేము ఎంతో కృషి చేస్తున్నాము. ఇందులో ఆరోగ్య మిత్రల జీతభత్యాలు చాలా తక్కువగా ఉన్నాయి. వీరిలో ఆరోగ్య మిత్రలు 2007 నుండి చేస్తున్న ఉద్యోగం చేస్తున్నారు. 17 సంవత్సరాలు సర్వీస్ చేసినా గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. గతంలో ట్రస్ట్ ఇచ్చిన హామీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత యూనియన్ పరంగా మా జీతాలు పెంచాలని కోరుతూ 2026 డిసెంబర్ తన ముఖ్యమంత్రి ని కలిసి సమస్యను వివరించాము ఫిబ్రవరి ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ కి సమస్యలను చెప్పడం జరిగిందనీ జూన్ 240 వైద్యారోగ్య శాఖామంత్రి ని కలిసి ఆరోగ్య మిత్ర సమస్య పరిష్కరించాలని కోరాము. మే 1605. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కుని కలిసి మా సమస్యలను తెలియజేయడం జరిగింది మంత్రి దామోదర రాజనర్సింహ, పరీద్ అలీ తదితరులకు మేము రిప్రజెంటేషన్ ఇచ్చిన ఎలాంటి న్యాయం జరగడం లేదనీ ఆవేదన చెందామని అన్నారు. అర్హత కు తగిన వేతనాలు లేవు, పారిశుద్ధ్య కార్మికుల కంటే తక్కువగా ఉంచడంతో ఉ ద్యోగులందరు ఆర్థిక ఇబ్బందులలో ఉన్నారనీ వారికిస్తున్న వేతనం నగం వేతనం రవాణా ఖర్చులకు మిగతా సగం ఇంటి అద్దెలకు పోవడం వలన కుటుంబ పోషణ భారంగా మారిందినీ నిత్యావసర ధరలు విపరీతంగా పెరుగుతున్న వేతనాలు పెంచాలని. వైద్య ఆరోగ్య ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసినా ఫలితం లేదనీ సమ్మెకు వెళ్ళాలని నిర్ణయించుకోవడం జరిగిందను ఆరోగ్య మిత్రలు, ఆగస్టు 20 తరువాత రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె లోకి వెళ్ళాలని నిర్ణయించు కున్నామని తెలిపారు. ఆలోపు అధికారులు చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలి అని ఆశిస్తున్నాం అన్నారు.



### ఆరోగ్య మిత్ర ఉద్యోగుల సమస్యలు..

ఆరోగ్య మిత్రలకు డేటా ప్రాసెసింగ్ఆఫీసర్ క్యాడర్ కల్పించాలి. జీవో నెం.60 ప్రకారం వేతనం రూ.22.750/-లు తక్షణమే అమలు చేయాలి. 2. ఆరోగ్య మిత్రల జీతభత్యాలు ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా కాకుండా నేరుగా ట్రస్ట్ ద్వారా చెల్లిం చాలి. కాంట్రాక్ట్ విధానంలోకి మార్చాలి. 3.రాబోయే పి ఆర్సిలో కనీస వేతనం రూ.35,000/-లతో పాటు టిఏ, డిఏ సౌకర్యం, కల్పించాలి. 4. షిఫ్టింగ్ విధానాన్ని రద్దు చేయాలి. 16 సంల నుండి పిహెచ్ సి,లో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్యమిత్రలను తిరిగి పిహెచ్ సిలో నియమిం చాలి, ఆరోగ్య శ్రీ లో ఖాళీ పోస్టులను భర్తీ చేసి, సీనియారిటీ ప్రకారం ప్రమోషన్స్ ఇవ్వాలి. విధీ, నిర్వహణలో మరణించిన ఉద్యోగికి ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా కల్పించాలి. 6 ఉద్యోగులందరికీ హెల్త్ కార్డ్ సౌకర్యం కల్పించాలి. ఈ కార్య క్రమంలో సాయిబాబా అధ్యక్షులు (ఆరోగ్యశ్రీ మిత్రల విభాగం) ప్రధాన కార్యదర్శి అల్లావుద్దీన్ (ఆరోగ్యశ్రీ మిత్రల విభాగం సందీప్ రెడ్డి పున్నారు.

## మార్కండేయ ఆలయంలో ఘనంగా

# గాయత్రి యజ్ఞం

బిక్కనూర్, ఆగష్టు 19, సూర్య మేజర్ న్యూస్



రాఖీ పౌర్ణమి సందర్భంగా మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో ఉన్న శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో సోమ వారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, గాయత్రి యజ్ఞం నిర్వహించారు. అనంతరం నూతన యజ్ఞోపవీత ధారణ చేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రతినిధులు బతిని రాజేందర్, శ్రీరామ్ లక్ష్మీపతి, తుమ్మ సత్యనారాయణ, బల్ల బాల్‌లింగం, రవి కుమార్, కృష్ణయ్య, బాలకిషన్, హరికృష్ణ, రాజేందర్, శ్రీహరి, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో

# రక్షాబంధన్ వేడుకలు.

బీర్కూర్, ఆగష్టు 19, సూర్య మేజర్ న్యూస్



బీర్కూరు మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో సోమవారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, విద్యార్థులకు రాఖీలు కట్టి పండగ శుభాకాంక్షలు తెలుపు కున్నారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు రక్షాబంధన్ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉ పాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాజంపేట బంద్

రాజంపేట, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్

నేడు రాజంపేట బంద్ నిర్వహిస్తున్నట్లు హిందూ ఐక్యవేదిక ప్రతినిధులు తెలిపారు. బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ బందుకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. వాణిజ్య వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి బందులో పాల్గొనాలని ఈ సందర్భంగా వారు సూచించారు. బంగ్లాదేశ్లో జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని వారు డిమాండ్ చేశారు.



# విద్యార్థులు సోదరభావంతో మెలగాలి

## బీసీ వెల్ఫేర్ అధికారిని

బిక్కనూర్, ఆగస్టు 19, సూర్య మెజర్ న్యూస్

విద్యార్థులు తమ తోటి విద్యార్థినిల పట్ల సోదర భావంతో మెలగాలని బీసీ వెల్ఫేర్ అధికారిని సునీత చెప్పారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక బిసి బాలుర హాస్టల్ లో రక్షాబంధన్ పండుగను పురస్కరించుకొని ఆమె విద్యార్థులకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ తోటి విద్యార్థినీలను అక్క చెల్లెలుగా భావించి వారి పట్ల మంచి భావంతో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా రక్షాబంధన్ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# మహిళా డాక్టర్ హత్య పట్ల నిరసన.

## క్యాండిల్ ర్యాలీ.

ఆర్మూర్ ప్రతినిధి, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్.




మహిళ డాక్టర్ పై అత్యాచారం హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ గ్రామ చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా తెలికాం డైరెక్టర్ షాహిద్ మాట్లాడుతూ., పశ్చిమ బెంగాల్ లో దారుణమైన సామూహిక అత్యాచారం హత్య పై జ్యుడీషియల్ ఎంక్వైరీ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గతంలో జరిగిన బిల్కీస్ భాను పై అత్యాచారం జరగక గుజరాత్ కోర్టు 11 మందిని విడుదల చేయగా బాధితురాలు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో విచారణ చేపట్టారు. అదేవిధంగా హర్యానాలో జరిగిన అత్యాచార నిందితుడికి శిక్ష పడకుండా బెయిల్ పై బయట తిరుగుతున్నాడని ఆరోపించారు. నిర్భయ చట్టాల వల్ల బాధితులకు నమ్మకం లేకుండా పోయిందని అన్నారు. దేశంలో ఎవరైనా అత్యాచారం చేయడానికి ప్రయత్నిస్తే భయంకర శిక్షలు పడేలా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫయాజ్ ఖాన్, రెజ్వాన్ మాలిక్, రెహాన్ ముస్తాక్, అబ్రార్, ఫైసల్, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి.

బాల్కొండ ప్రతినిధి, ఆగస్ట్ 19, సూర్య మేజర్ న్యూస్

అర్హులైన రైతులందరికి ఎలాంటి షరతులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ నాయకుడు బొదిరె నర్సయ్య డిమాండ్ చేశారు. సోమవారం భీమ్‌గల్ బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యులు ముత్యాల సునీల్ కుమార్ రుణమాఫీ విషయం లో మాట్లాడడం సరికాదన్నారు. రుణమాఫీ వంద శాతం అయ్యిందని చెబుతున్న ముత్యాల సునీల్ క్షేత్ర స్థాయిలో వెళ్లి రుణమాఫీ రైతుల బాధలు తెలుసుకోవాలని సూచించారు. రుణమాఫీ కాని వారికీ ప్రభుత్వం తో మాట్లాడి మాఫీ అయ్యేలా చూడాలని పేర్కొన్నారు. రైతులను మభ్యపెట్టాలని చూస్తే రైతులతో కలిసి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. బాల్కొండ నియోజకవర్గం లో మొత్తం 45 వేయిల మంది రైతులకు రుణమాఫీ అయ్యేది ఉంటే కేవలం 15500 మందికి, భీమ్‌గల్ టౌన్ లో 4834 మంది రైతులకు 2186 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయ్యిందని లెక్కలు వెల్లడించారు. ఇంకా 60 శాతం రైతులకు రుణమాఫీ కాలేదని గుర్తు చేశారు. తప్పుడు వాగ్దా నాలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే మోసం చేస్తే రైతులే బుద్ధి చెప్పాల్సి ఉంటుందన్నారు. రుణమాఫీ విషయం లో ఎలాంటి షరతులు లేకుండా ఋణం ఉన్న రైతులందరికి మాఫీ వర్తింపు చేయాలని లేకుంటే మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులతో కలిసి అసెంబ్లీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశం లో బీఆర్ఎస్ లీడర్లు మల్లెల ప్రసాద్, నీలం రవి, సత్య గంగయ్య, పతాని లింబాద్రి తదితరులు ఉన్నారు.




# నేటి నుంచి ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభం

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్






కామారెడ్డి బ్యూరో
సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 19

నేటి నుంచి ఓటర్ జాబితా నవీకరణ (సవరణ) ప్రక్రియ ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం లో సోమవారం ఓటర్ జాబితా నవీకరణ పై తాసిల్దార్లు, ఉప తాసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి సర్వేను పకడ్బందీగా చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 లో భాగంగా ఓటర్ జాబితా తయారు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పుడున్న జాబితాలో పేర్లు ఉన్నవారు శాశ్వతంగా ఎక్కడికైనా వెళ్లిపోయారా, చనిపోయారా, పేర్లలో తప్పులు ఉన్నాయా అనే అంశాలను బిఎల్వోలు తెలుసుకునే విధంగా చూడాలన్నారు. 2025 జనవరి 1 నాటికి 18 ఏళ్ల నిండి ఓటర్ జాబితాలో పేరు లేకుంటే వారి నుంచి దరఖాస్తు స్వీకరించాలని చెప్పారు. ఈ ప్రక్రియలో తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటర్ జాబితా ముసాయిదా ను అక్టోబర్ 29న ప్రకటించనున్నట్లు తెలిపారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 10 వరకు ఇంటింటా సర్వే పనులు పూర్తిచేసే విధంగా అధికారులు చూడాలన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో 1500 మంది ఓటర్ల కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉంటే మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ఒక కుటుంబం మొత్తం సభ్యులు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలని కోరారు. సర్వే చేసిన ప్రతి ఇంటికి స్టిక్కర్ అతికించాలని సూచించారు. మృతి చెందిన వారి పేర్లు తొలగించడానికి కుటుంబ సభ్యులకు నోటీస్ అందజేయాలని తెలిపారు. మృతి చెందిన వారి డెత్ సర్టిఫికెట్ నకలు తీసుకొని పేరును తొలగించాలని చెప్పారు. కొత్త ఓటర్ నమోదుకు ఆధార్ నెంబర్, పదో తరగతి మార్కుల జాబితా ఆధారంగా 18 ఏళ్ల నిండిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఓటు హక్కు లేని వారు ఫారం- 6 లో బిఎల్ఓకు అందజేసి, ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రేపు మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో తాసిల్దార్లు సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. వారి అభిప్రాయాలు తీసుకొని, అందరి జాబితా తయారీకి అందరి సహకారం ఉండేలా చూడాలన్నారు. విఐపి ఓటర్లు జాబితా నుంచి తప్పిపోకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ, మాజీ ప్రజా ప్రతినిధుల పేర్లు ఓటర్ జాబితాలలో ఉండే విధంగా చూడాలని చెప్పారు. సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఎల్లారెడ్డి ఆర్డిఓ ప్రభాకర్, ఎన్నికల విభాగం అధికారులు, వివిధ మండలాల తహసిల్దార్లు, ఉప తాసిల్దార్లు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు.

నాగిరెడ్డిపేట్, ఆగస్ట్ 19, సూర్య మేజర్ న్యూస్



మండలంలో రక్షా బంధన్ వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అక్కాచెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ కొనుగోళ్లకు వచ్చిన మహిళలతో విక్రయ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. ఈ మేరకు రాఖీ కట్టిన సోదరీ మణులకు సోదరులు కానుకలు అందించారు. స్థానిక మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డికి చెల్లెలు నవనీత రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.. పండుగను పురస్కరించుకుని ఆడపడుచుల రాకలతో ప్రతీ ఇళ్లు బంధుమిత్రులతో కళకళాడాయి. పండుగను పురస్కరించుకుని స్వీట్లు, రాకీ దుకాణాలకు ప్రజలంతా తరలివచ్చి తమకు కావాల్సిన స్వీట్లు, రాఖీలు కొనుగోలు చేశారు.

# భీమ్‌గల్ లో భారీ వర్షం

బాల్కొండ ప్రతినిధి
ఆగస్ట్ 19 ,సూర్య మేజర్ న్యూస్

భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో సోమవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. సుమారు రెండు గంటల పాటు ఏకధాటిగా కురిసింది. సోమవారం సంత కావడం, దానికి తోడు రాఖీ పండగ ఉండడంతో వర్షానికి వ్యాపారస్తులు ఏర్పాటు షాప్ లు తడిసిపోయాయి. పండగ కొనుగోళ్ళ కొరకు వచ్చిన ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు.వర్షం దంచి కొట్టడంతో రోడ్ల పై నీరు మోకాళ్ళ లోతు వచ్చి చేరింది. పాద చారులు, వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. కాలనీలు జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాలు నీటితో నిండుకున్నాయ్. పొలాల్లో నీరు నిలిచింది. మురికి కాలువలు పొంగి పోర్లడంతో మురికి, చెత్త, చెదారం రోడ్ల పై చేరింది. కాలనీల్లోని రోడ్లన్నీ చెత్త తో నిండిపోయి దుర్గంధ భరితంగా మారాయి. కాలనీ ప్రజలు ఇబ్బందులకు లోనయ్యారు.



## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికి

### రాఖీ కట్టిన మంత్రి సీతక్క

**బిక్కనూర్, ఆగస్టు 19, సూర్య మెజార్ న్యూస్**



రక్షా బంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపారి భీమ్ రెడ్డికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క రాఖీ కట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి హైదరాబాదులోని ఆమె నివాసానికి వెళ్లి రాఖి కట్టించు కున్నాడు. అనంతరం మంత్రి సీతక్కకు పుష్ప గుచ్చాన్ని అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల, అక్క తమ్ముళ్ల సోదర భావానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పర్వదినాన్ని రాష్ట్ర ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపు కోవాలని, మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యంతో పాటు సబ్సిడీ గ్యాస్, ఉచిత కరెంటు తో పాటు 6 గ్యారంటీలను అమలు చేస్తుందని ఆమె చెప్పారు.

## డయల్ 100 కాల్ కి ఫోన్ చేసి

### దుర్వినియోగం చేస్తున్న వ్యక్తిని బైండోవర్ చేసిన పోలీసులు

**మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 19**



మాచారెడ్డి మండలంలోని ఘనపూర్ గ్రామానికి చెందిన ఎరిగే చందు అనే వ్యక్తి ప్రతిరోజు మద్యం సేవించిన అనంతరం డయల్ 100 కాల్ కి ఫోన్ చేసి దుర్వినియోగం చేస్తున్నందున సోమవారం మాచారెడ్డి పోలీసులు మండల తహసిల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా మండల ప్రజలకు 100 డయల్ నెంబర్ కి అత్యవసర సేవలకు మాత్రమే వినియోగించుకోవాలని మాచరెడ్డి పోలీసులు తెలిపారు.

## శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 19**

శ్రావణమాసం మూడోవ సోమవారం కావడంతో ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న శివాలయాలు, రామలింగేశ్వర ఆలయము ప్రత్యేక అభిషేకాలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా ఆలయాలలో కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం భక్తులకు ఏర్పాటు చేశారు. తలంటు స్థానాలు చేసి కుటుంబ సభ్యులతో శివాలయాల్లో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. భిక్కనూరు సిద్ధరామేశ్వర స్వామి ఆలయంలో మద్దికుంట బుగ్గ గ్రామీణ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో అడ్లూరు ఎల్లారెడ్డి వీరభద్ర ఈశ్వర ఆలయంలో కృష్ణాజివాడి రాజరాజేశ్వరాలయంలో, సంతాయిపేట్ భీమేశ్వరాలయంలో, లింగంపేట్ సంగమేశ్వర ఆలయంలో, గాంధారి మండలంలోని పెట్ సంఘంలో సంగమేశ్వ రాలయంలో, బాన్సువాడ సోమేశ్వరాలయంలో, నాగిరెడ్డిపేటలో సోమ లింగేశ్వర ఆలయంలో, జుక్కల్ మండలంలో కౌలాస్ లో సోమ నాథేశ్వరాలయంలో, బిచ్కుంద శివాలయం లో ప్రత్యేక అర్చన అభిషేక కార్యక్రమాలు భక్తులు నిర్వహించారు. శ్రావణమాసం మూడవ సోమవారం కావడం సందర్భంగా శివాలయాల్లో భక్తులు ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులతో శివాలయాలను కిటకిటలాడాయి.. ఈ సందర్భంగా ఆయన శివాలయాల్లో తీర్థప్రసాదాలు అన్నదాన వితరణ తో పాటు తీర్థ ప్రసాదాలను తీసుకొని భక్తులు సంతోషంగా చేస్తున్నారు ప్రత్యేక అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించినట్లు ఆలయాలకు కమిటీ నాయకులు తెలిపారు.





## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**సదాశివనగర్, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్**



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా సదాశివనగర్ మండలం యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగూరే 108వ శుభాకాంక్షలు తెలుపుతూ ఆయనకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలం కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్లో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల మాజీ ఉప సర్పంచ్ వంకయల రవి, యూని యన్ ప్రెసిడెంట్ వ్యాసాభట్టు విష్ణువర్ధన్, జిల్లా ఉపాధ్యక్షుడు ఉమాశేఖర్, మండల మాజీ అధ్యక్షులు దీకొండ శ్రీధర్, శ్రీకాంత్, రవితేజ, సాయి సంతోష్, నిశాంత్ లు పాల్గొన్నారు.

## అన్న చెల్లెళ్ల అనుబంధం.. ఘనంగా రాఖీ పండుగ వేడుకలు.

**ఆర్మూర్ ప్రతినిధి**

**ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్**





అన్న చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచింది రాఖీ పండుగ. అన్న చెల్లెలు మధ్య ఉన్న ప్రేమను రాగాలతో దూర ప్రాంతాలను సైతం లెక్కచేయకుండా తరలి వెళ్లి రాఖి కట్టి ఆశీర్వాదాలు తీసుకుని ఆనవాయితీ కొనసాగుతోంది. ఆర్మూర్ పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలు, నియోజకవర్గాల్లోని ప్రజలు రాఖీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రాఖీలు కట్టిన మహిళలు స్వీట్లు తినిపించి తన ప్రేమను పంచుకున్నారు.. దీనిలో భాగంగా ఆర్మూర్ పట్టణంలోని జర్నలిస్టు కాలనీలో రాఖీ పండుగను పురస్కరించుకొని వినూత్న కార్యక్రమం నిర్వహించారు. కాలనీలోని రోడ్లపై ద్విచక్ర వాహన దారులు ఎవరైనా కనిపిస్తే హెల్మెట్ ధరించాలని సూచిస్తూ రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని అన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు పూర్తి సహకారం అందించాలని కోరారు. లేనిపక్షంలో తల్లిదండ్రులపై నీకు ఇచ్చిన కేసులు సైతం నమోదు అయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొక్కెర భూమన్న సత్యనారాయణ గౌడ్ గడ్డం శంకర్, ఎల్ టి కుమార్, ఎస్సైలు గంగాధర్, అంజమ్మ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలకత్తా డాక్టర్ వైద్య విద్యార్థిని అత్యాచార ఘటనలో నిందితులను ఉరితీయాలి

### నర్సింలు



**రాజంపేట, ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్**

కలకత్తా నగరంలో డాక్టర్ వైద్య విద్యార్థిని అత్యాచారం ఘటనకు బాధ్యులను ఉరి తీయాలని సూర్య రిపోర్టర్ నర్సింలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., కలకత్తా సంఘటన అత్యంత దారుణమని ఇప్పటివరకు బాధ్యులను గుర్తించకపోవడం శోచనీయం అన్నారు. ఈ సంఘటనతో ముడిపడిన వారిని వెంటనే ఉరి తీయాలన్నారు. వైద్యో నారాయణో హరి అని చెప్పుకునే భారత దేశంలో వైద్యులకు రక్షణ లేకుండా పోవడం చాలా బాధాకరమన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ను ఏర్పాటు చేసి నిందితులను బహిరంగంగా ఉరితీయాలన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు రక్త పరీక్షల నిర్వహణ

**ఎల్లారెడ్డి, ఆగస్ట్ 19, సూర్య మేజర్ న్యూస్.**

ఎల్లారెడ్డి మండల కేంద్రంలో సోమవారం బిందర్ లో భవన నిర్మాణ కార్మికులకు ఇతర రంగాల కార్మికులకు రక్త పరీక్షలు నిర్వహించినట్లు అబ్దుల్ రజాక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ., 20 మంది కార్మికులకు రక్త పరీక్షలు నిర్వహించార, భవన నిర్మాణ రంగాల కార్మిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయానికి ప్రతి భవన నిర్మాణ రంగాల కార్మికులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ పరీక్షల వలన కార్మికులకు ఎటువంటి సమస్యలు ఉన్న సంక్షేమ మండలి మరియు రాష్ట్ర ప్రభుత్వం వారి దృష్టికి వెళ్లడం జరుగుతుందనీ తెలిపారు కార్మికులకు ఆ సమస్య ఎందువలన వచ్చిందో, దానికి పరిష్కారం కనుక్కోవడం జరుగుతుందనీ, రక్త పరీక్షల అనంతరం వ్యాధికి సంబంధించిన మందులను కార్మికులకు అందించడం జరుగుతుందనీ అన్నారు. త్వరలో ఎల్లారెడ్డిలో క్యాంపు నిర్వహిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి కార్మికులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధ్యానబోయిన శ్యామ్, మహమ్మద్ ఖలేద్, మహమ్మద్ ఖలీల్, గోపాల్ రెడ్డి, రామ్మోహన్ రావు, నారాయణ మేస్త్రి, శివాజీ, తది తరులు పాల్గొన్నారు.

